# సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ప్రాక్టీస్ పేపర్

1. అంతరగ్రహం కానిది?
   1) బుధుడు  2) గురుడు
   3) శుక్రుడు  4) కుజుడు

2. సూర్యుని కిరణాలు లంబంగా పడతాయి అనే అంశం ఆధారంగా తప్పుగా జతపరిచింది?
   1) మార్చి 21– భూమధ్య రేఖ
   2) జూన్ 21 – మకర రేఖ
   3) సెప్టెంబరు 23– భూమధ్య రేఖ
   4) డిసెంబరు 22– మకర రేఖ

3. తప్పుగా జతపరిచింది?
   1) ఉత్తర అమెరికా – హరికేన్లు
   2) తూర్పు ఆసియా –టైఫూన్లు
   3) హిందూ మహాసముద్రం– తుపాన్లు
   4) ఫిలిప్పీన్స్ – టోర్నెడో

4. విశ్వ ఆవిర్భావ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
   1) ఇమ్మాన్యువల్ కాంట్  2) జార్జెస్ ఏబ్ లిమిటీర్
   3) మౌల్టన్  4) చాంబర్లీన్

5. వెజ్‌వర్ అభిప్రాయం ప్రకారం పాంజియా వివిధ భూ ఖండాలుగా విడిపోవడానికి కారణం?
   1) భూమిలోని అంతర్గత ఉష్ణోగ్రత
   2) భూమిపైగల బాహ్య ఉష్ణోగ్రత
   3) భూ అంతర్భాగాల్లో కదలికలు
   4) సముద్ర అంతర్భాగాల్లో కదలికలు

6. ఆసియా ఖండానికి పశ్చిమ భాగంలో సరిహద్దు కానిది?
   1) యూరల్ పర్వతాలు  2) యూరప్ నది
   3) కాస్పియన్ సముద్రం  4) నల్ల సముద్రం

7. భూ పవనాలు, సముద్ర పవనాలు ఏర్పడటానికి గల కారణం?
   1) ఉష్ణోగ్రతల్లో వైవిధ్యం
   2) అక్షాంశం, ఎత్తుల ప్రభావం
   3) భూమి, జల భాగాలు ఉష్ణోగ్రతలను గ్రహించడంలో, చల్లబడటంలో వైవిధ్యం
   4) ఏదీ కాదు

8. సరైన జత?
   1) ఎవరెస్ట్ – అలస్కా
   2) కిలిమంజారో–ఇండోనేసియా
   3) ఎల్‌బ్రస్ – రష్యా
   4) అకాన్ కాగ్మా – టాంజానియా

9. దక్షిణ అమెరికాకు సంబంధించి సరైంది కానిది?
   1) పొడవైన దేశం ఉన్న ఖండం
   2) పొడవైన నది ఉంది
   3) పొడవైన ఎడారి ఉంది
   4) అత్యధిక అగ్ని పర్వతాలున్న ఆండీస్ ముడత పర్వతాల్లో ఉన్నతి

10. ఆసియాలో అత్యధిక పారిశ్రామికీకరణ చెందిన దేశం?
   1) చైనా  2) మలేసియా
   3) జపాన్  4) భారతదేశం

11. భూ పరిభ్రమణానికి సంబంధించి సరికాని ప్రవచనం?
   1) భూమి సూర్యుని చుట్టూ తిరిగే నిర్ణీత మార్గాన్ని కక్ష్య అంటారు
   2) ఈ కక్ష్య వృత్తాకారంలో ఉంటుంది
   3) ఈ కక్ష్య పొడవు 965 మిలియన్ కి.మీ
   4) భూ పరిభ్రమణానికి ఏడాది కాలం పడుతుంది.

12. పశ్చిమ కనుమల్లోని వరాహ పర్వతాల్లో పుట్టిన నది?
   1) తుంగభద్ర  2) పెన్నా
   3) మంజీర  4) శబరి

13. మన రాష్ట్రంలోని అడవులకు సంబంధించి సరైంది?
   1) అడవుల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్‌ది 19 వస్థానం
   2) నల్లమల అడవులు రాష్ట్రంలో పెద్ద అడవులు
   3) రాష్ట్రంలో ప్రధానంగా ఉన్నవి ఆకురాల్చు అడవులు
   4) పైవన్నీ

14. దేశంలో మరెక్కడా లేని విధంగా విశాఖ ఓడరేవు నిర్మాణానికి ప్రకృతి కల్పించిన సదుపాయాలు ఇవి?

www.sakshieducation.com

1) డాల్ఫిన్ నోస్ పర్వతాలు
2) అలల తాకిడి లేని ప్రాంతం
3) భూ ఆకర్షణ ప్రాంతం
4) 1, 2 వాస్తవాలు

15. వాతావరణ పీడనాన్ని ప్రభావితం చేయని అంశం?
1) ఒక ప్రదేశం ఎత్తు
2) సముద్ర ప్రవాహాలు
3) ఉష్ణోగ్రత
4) నీటి ఆవిరి

16. భూకంప నాభి లోతు పెరిగే కొద్దీ భూకంప ప్రభావానికి గురయ్యే ప్రాంత వైశాల్యం?
1) పెరుగుతుంది
2) తగ్గుతుంది
3) తీవ్రంగా పెరుగుతుంది
4) తీవ్రంగా తగ్గుతుంది

17. ప్రపంచంలో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రాంతానికి సంబంధించిన సరైన వాక్యం?
1) ప్రపంచంలో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రాంతం వయలిలీ పర్వత శిఖరం
2) ఇది హవాయి ప్రాంతంలోని కౌవాయి ద్వీపంలో ఉంది.
3) ఇక్కడ వార్షిక వర్షపాతం 1234.4 సెం.మీ
4) పైవన్నీ

18. టైగా మండలంలో శీతోష్ణస్థితికి సంబంధించి సరైంది కానిది?
1) ప్రపంచంలో అత్యధిక వార్షిక శీతోష్ణ ఆధారిత తారతమ్యాల్ని కల్గి ఉంటుంది.
2) సంవత్సరంలో ఎక్కువ భాగాన్ని ఆక్రమించే చలి కాలం
3) ఏడాది పొడవునా ఉష్ణోగ్రత నీటి ఘనీభవన స్థానం కంటే తక్కువ
4) సంవత్సరంలో సగం కంటే ఎక్కువ కాలం ఉష్ణోగ్రత నీటి ఘనీభవన స్థానం కంటే తక్కువ

19. భూటాన్‌తో సరిహద్దు పంచుకోని రాష్ట్రం?
1) సిక్కిం
2) పశ్చిమ బెంగాల్
3) మేఘాలయ
4) అస్సాం

20. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో పత్తి పంట బాగా పండటానికి కారణమైన మృత్తికలు?
1) నల్లరేగడి
2) ఎర్ర నేలలు
3) ఒండ్రు నేలలు
4) లాటరైట్ నేలలు

21. సరిగా జతపరచండి

| | |
|---|---|
| 1. అబూ కొండలు | ఎ. పచ్‌మరి |
| 2. మహదేవ్ కొండలు | బి.దొడబెట్ట |
| 3. ఊటీ | సి. అనైముడి |
| 4. అన్నామలై కొండలు | డి. గురు శిఖర్ |

1) 1–డి, 2–ఎ, 3 – బి, 4–సి
2) 1–డి, 2–సి, 3 – ఎ, 4– బి
3) 1–ఎ, 2–సి, 3 – బి, 4–డి
4) 1–డి, 2–సి 3 – బి, 4–ఎ

22. ఒక పట్టణంలో దైనిక ఉష్ణోగ్రతల వ్యత్యాసం స్వల్పంగా ఉంటుంది. కారణం?
1) ఆ పట్టణం ఖండాంతర్గత ప్రాంతాల్లో ఉంది
2) తీర ప్రాంతంలో ఉంది
3) అడవులకు సమీపంగా ఉంది
4) అడవులకు దూరంగా ఉంది

23. మన దేశంలో ఆర్థికంగా చాలా ముఖ్యమైన అడవులు?
1) సతత హరిత అడవులు
2) ఉష్ణ మండల తేమతో కూడి న ఆకురాల్చు అడవులు
3) ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవులు
4) ఆల్పైన్ ఉద్భిజ్జాలు

24. 90 డిగ్రీల అక్షాంశం వద్ద పగటి కాలం ఎంత?
1) నెల రోజులు
2) 3 నెలలు
3) 6 నెలలు
4) 9 నెలలు

25. ఏ దిక్చక్రంపై సూర్యుని కిరణాలు ప్రసరించినపుడు శరత్కాలపు విషువత్తు సంభవిస్తుంది?
1) జూన్ 12
2) డిసెంబరు 18
3) సెప్టెంబరు 23
4) మార్చి 21

26. జైనమత సూత్రాలలో అస్తేయం అనగా?
1) ఆదాయానికి మించి ఆస్తులు లేకపోవడం
2) అవసరానికి మించి ఆస్తి కలిగి ఉండటం
3) ఇతరుల ఆస్తిని దొంగలించడం
4) ఇతరుల ఆస్తిని అపహరించకుండా ఉండటం

27. రేవతీ ద్వీపం అనే నౌకాదళ కేంద్రం ఎవరికి చెందింది?
1) చోళులు
2) చాళుక్యులు

www.sakshieducation.com

3) శాతవాహనులు 4) పల్లవులు

28. 'విశిష్టాద్వైతం'ను ప్రతిపాదించింది?
1) మధ్వాచార్యుడు 2) రామానుజాచార్యుడు
3) రామానందుడు 4) శంకరాచార్యులు

29. అమృత్‌సర్ సంధి జరిగిన సంవత్సరం?
1) 1807 2) 1805 3) 1809 4) 1811

30. 'మత సంస్కరణోద్యమానికి వేగుచుక్క' అని ఎవరిని అంటారు?
1) జాన్ విక్లిఫ్ 2) మార్టిన్ లూథర్
3) వివేకానందుడు 4) రాజారాం మోహన్‌రాయ్

31. చైనా గోడను నిర్మించిన షియో వాంగ్ టీ ఏ వంశానికి చెందినవాడు?
1) షాంగ్ 2) జంగ్ 3) చింగ్ 4) జింటా

32. రోమన్ గొప్పకవి
1) సిసిరో 2) వర్జిల్ 3) టొసిటస్ 4) హొరాస్

33. 1860లో రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఇటలీ పార్లమెంట్‌ను సమావేశపరిచిన చోటు?
1) రోమ్ 2) బెర్లిన్ 3) ట్యూరిన్ 4) ఫ్రాంక్‌ఫర్డ్

34. మార్కెట్ ధరల్ని నియంత్రించి ధరల్ని అదుపులో ఉంచిన సుల్తాన్?
1) ఫిరోజ్‌షా తుగ్లక్ 2) మహ్మద్‌బిన్ తుగ్లక్
3) అల్లాఉద్దీన్ ఖిల్జీ 4) జలాలుద్దీన్ ఖిల్జీ

35. మాన్యఖేటనం నగరాన్ని నిర్మించిన రాష్ట్రకూట పాలకుడు?
1) అమోఘవర్షుడు 2) దంతిదుర్గుడు
3) గోవిందుడు 4) కృష్ణుడు

36. 'అరబ్బుల సింధూ ఆక్రమణ' సత్ఫలితాలివ్వని ఘన విజయం అని అభివర్ణించింది?
1) లేన్‌పూల్ 2) సులేమాన్
3) ఈశ్వరీ ప్రసాద్ 4) ఆర్.ఎస్.శర్మ

37. శివాజీ కాలంలో పటిష్టమైన నౌకాదళ కేంద్రం?
1) రాయ్‌ఘర్ 2) కొలాబా
3) పురంధర్ 4) కొంకణ్

38. వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతికి 1803లో అంగీకరించిన మొఘల్ చక్రవర్తి?
1) బహదూర్ షా 2) షా ఆలం-1
3) రెండో అక్బర్ 4) షా ఆలం -2

39. 1891 నాగ్‌పూర్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
1) సరోజినీ నాయుడు 2) దాదాభాయ్ నౌరోజీ
3) పి. ఆనందాచార్యులు 4) జార్జ్ యూల్

40. ఫ్రాన్స్‌లో 'ఫిజియోక్రాట్స్' అంటే అర్థం?
1) రాజకీయ వేత్తలు 2) భౌతిక శాస్త్రవేత్తలు
3) ఆర్థిక శాస్త్రవేత్తలు 4) మత ధర్మ శాస్త్రవేత్తలు

41. క్రూసేడులు అనే మత యుద్ధాల్ని ప్రోత్సహించిన పోప్?
1) లియో-10 2) పయస్ -7
3) అర్బన్-2 4) జాన్‌పాల్-2

42. 'యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ' అని వ్యాఖ్యానించింది?
1) బిస్మార్క్ 2)రెండో విలియం
3) కవూర్ 4) మీరాబూ

43. ఏ దేశాల మధ్య సంభవించిన చాకో వివాదాన్ని నానాజాతి సమితి పరిష్కరించింది?
1) పెరుగ్వే- బొలీవియా 2) స్వీడన్- ఫిన్‌లాండ్
3) ఇటలీ- గ్రీస్ 4) ఫిన్‌లాండ్ - రష్యా

44. వార్సా ఒప్పందం వీరి మధ్య జరిగింది?
1) రష్యా, మిత్ర దేశాలు 2) అమెరికా, మిత్ర దేశాలు
3) ఇంగ్లండ్, మిత్ర దేశాలు 4) ఫ్రాన్స్, మిత్ర దేశాలు

45. మిగులు భూముల్ని భూస్వాముల నుంచి స్వచ్ఛంద ప్రాతిపదికపై సేకరించి పేదలకు పంచింది?
1) మహాత్మా గాంధీ 2) జయప్రకాశ్ నారాయణ్
3) నెహ్రూ 4) వినోబా భావే

46. బౌద్ధ మతాన్ని స్థాపించిన సంవత్సరం?
1) క్రీ.పూ 625
2) క్రీ.పూ 625
3) క్రీ.పూ 525
4) క్రీ.పూ 725

47. 'ఖయి' అనే సంగీతవాద్య సాధనాన్ని ఆవిష్కరించింది?
1) ధారాషుకో
2) అబుల్ ఫజిల్
3) అమీర్ ఖుస్రూ
4) థాన్‌సేన్

48. మొత్తం ప్రయోజనం తగ్గుతున్నప్పుడు ఉపాంత ప్రయోజనం అక్షానికి ________?
1) దిగువ ఉండి రుణాత్మకం అవుతుంది.
2) ఎగువ ఉండి ధనాత్మకం
3) సమాంతరంగా ఉంటుంది
4) లంబంగా ఉంటుంది.

49. ఒక పేదవానికి కారు కొనాలనే కోరిక ఉన్నప్పటికీ అది డిమాండ్ కాకపోవడానికి కారణం ?
1) కోరిక ఉంది. కొనుగోలు శక్తి ఉంది
2) కోరిక లేదు కానీ కొనుగోలు శక్తి ఉంది
3) కోరిక ఉన్నా కొనుగోలు శక్తి లేదు
4) కోరిక, కొనుగోలు శక్తి రెండూ లేవు

50. సాధారణంగా కార్ల ధర తగ్గినప్పుడు పెట్రోల్‌కు డిమాండ్ ...?
1) పెరుగుతుంది
2) తగ్గుతుంది
3) ఏ మార్పూ ఉండదు
4) తీవ్రమైన మార్పు ఉండదు.

51. భూమి లక్షణం కాని దాన్ని గుర్తించండి?
1) ప్రకృతి కానుక
2) సప్లయ్ పరిమితం
3) క్షీణ ప్రతిఫలాలు
4) భూసారంలో తేడాలు ఉంటాయి

52. అసంపూర్ణ పోటీ మార్కెట్ కానిది?
1) ఏక స్వామ్యం
2) ద్వి స్వామ్యం
3) అపరిమిత స్వామ్యం
4) పైవన్నీ

53. ఒక వ్యక్తి తాను అద్దెకు తీసుకున్న ఇంటికి నెలకు రూ. 3000 చెల్లిస్తున్నాడు. ఇది ఏ రకమైన భాటకం?
1) కాంట్రాక్ట్ భాటకం
2) ఆర్థిక భాటకం
3) కొరత భాటకం
4) కృత్రిమ భాటకం

54. ప్రస్తుతం మన దేశంలో జాతీయాదాయాన్ని గణన చేస్తున్న సంస్థ?
1) ఎన్ఎస్ఓ
2) ఎన్ఎస్ఓ
3) సీఎస్ఓ
4) సీఎన్ఓ

55. పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడని బ్యాంక్?
1) నాబార్డ్
2) ఐడీబీఐ
3) ఐఎఫ్‌సీఐ
4) ఎస్ఎఫ్‌సీఎస్

56. గ్రామీణ పరపతి వ్యవస్థ దృష్ట్యా సంస్థాగతం కాని ఆధారాలు?
1) వడ్డీ వ్యాపారులు
2) వర్తకులు
3) స్థానిక దుకాణదారులు
4) పైవారందరూ

57. పన్ను విధానం సంక్లిష్టంగా ఉండి, అందరికీ అర్థమయ్యే రీతిలో లేకుండా ఉంటేఅది ఏ పన్ను నియమానికి వ్యతిరేకం?
1) సమతా నియమం
2) ఉత్పాదకతా నియమం
3) సౌలభ్య నియమం
4) ఏదీ కాదు

58. కిందివాటిలో పేదరిక నిర్మూలనా కార్యక్రమం కానిది?
1) ఎన్ఆర్ఈపీ
2) ఆర్ఎల్ఈజీపీ
3) ఎమ్ఎఫ్ఏఎల్
4) జేజీఎస్‌వై

59. మన దేశంలో నిరుద్యోగిత పెరుగుదలకు కారణం?
1) ఉపాధి రహిత వృద్ధి
2) శ్రామిక శక్తి పెరుగుదల
3) ప్రతికూల సాంకేతికం
4) పైవన్నీ

60. సంపద సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఆర్థికవేత్త?
1) ఆల్‌ఫ్రెడ్ మార్షల్
2) ఆడమ్‌స్మిత్
3) జాన్ మేనార్డ్ కీన్స్
4) రాబిన్‌సన్

61. సంక్షేమ ఆర్థిక శాస్త్రవేత్త అని ఎవరిని అంటారు?
1) ఆల్‌ఫ్రెడ్ మార్షల్
2) అమర్త్య సేన్
3) మహమ్మద్ యూనస్
4) ఆడమ్‌స్మిత్

62. జిల్లా జడ్జిని ఎవరు నియమిస్తారు?
1) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) రాష్ట్ర గవర్నర్
3) ముఖ్యమంత్రి
4) రాష్ట్ర న్యాయశాఖ

www.sakshieducation.com

63. పొలిటిక్స్ గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) అరిస్టాటిల్ 2) ప్లాటో
3) రూసో 4) సోక్రటీస్

64. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను ఏ ముఖ్యమంత్రి కాలంలో ప్రవేశపెట్టారు?
1) నీలం సంజీవరెడ్డి 2) ఎన్‌టీ రామారావు
3) కాసు బ్రహ్మానంద రెడ్డి 4) పీవీ నరసింహారావు

65. ఆర్థిక బిల్లు కాని బిల్లులను విధాన పరిషత్ మొదటిసారి ఎన్ని మాసాలు ఆపవచ్చు?
1) 6 నెలలు 2) 3 నెలలు
3) 4 నెలలు 4) నెల

66. సమావేశాలు నిర్వహించడానికి లోక్‌సభ, రాజ్యసభలకు కావల్సిన కోరం?
1) 1/10 వ వంతు 2) 1/10 వవంతు
3) 1/ 8 వవంతు 4) 1/ 4 వ వంతు

67. అత్యవసర అధికారాలు అంశాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
1) జర్మనీ 2) అమెరికా 3) బ్రిటన్ 4) నార్వే

68. భారత ప్రభుత్వం తొలిసారిగా షెడ్యూల్డ్ కులాలు అనే పదాన్ని ఏ చట్టంలో ఉపయోగించింది?
1) 1950 భారత ప్రభుత్వ చట్టం
2) 1935 భారత ప్రభుత్వ చట్టం
3) 1947 భారత ప్రభుత్వ చట్టం
4) 1955 భారత ప్రభుత్వ చట్టం

69. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను స్థాపించ డానికి పిలుపునిచ్చిన సమావేశం?
1) బెల్‌గ్రేడ్ సమావేశం 2) ఆల్జీర్స్ సమావేశం
3) కైరో సమావేశం 4) హవానా సమావేశం

70. రాజ్యాంగంలోని ఏ అధికరణం పిల్లల్ని కష్ట తరమైన పనుల కోసం వినియోగించకుండా నిషేధించింది?
1) 21 2)28 3) 17 4) 24

71. పార్లమెంట్ సంయుక్త సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు?
1) రాష్ట్రపతి 2) ఉప రాష్ట్రపతి
3) లోక్‌సభ స్పీకర్ 4) ప్రధాన మంత్రి

72. పాదచారులు ఏ ప్రదేశంలో రోడ్డు దాటుతారు?
1) ఫుట్‌పాత్ 2) డివైడర్
3) జీబ్రా క్రాసింగ్ 4) ట్రాఫిక్ ఐలాండ్

73. సమాచార హక్కు చట్టం పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తేదీ?
1) జూన్ 15, 2005 2) అక్టోబరు 12, 2005
3) అక్టోబరు 13, 2005 4) జూన్ 12, 2005

74. విధాన పరిషత్తుకు ఎన్నుకునే పట్టభద్రుల సంఖ్య?
1) 1/3 వ వంతు 2) 1/12వ వంతు
3) 1/6వ వంతు 4) 1/18వ వంతు

75. విద్యాప్రణాళికలో భారం వల్ల విద్యార్థుల అభ్యసనలో ఆనందం క్షీణించిందని పేర్కొన్న నివేదిక?
1) రామ్మూర్తి కమిటీ నివేదిక
2) ప్రొ. యశ్‌పాల్ కమిటీ
3) రాష్ట్ర సలహా సంఘం నివేదిక
4) జనార్దన్‌రెడ్డి కమిటీ నివేదిక

76. భారత దేశ విదేశాంగ విధానం అనే పాఠ్యాంశం విద్యార్థిలో ప్రముఖంగా ఈ భావనను అభివృద్ధి చేయుటకు దోహదపడుతుంది?
1) లౌకిక తత్వం 2) సాంస్కృతిక వారసత్వం
3) ప్రజాస్వామ్యం 4) అంతర్జాతీయ అవగాహన

77. సాంఘిక అధ్యయనాల విద్య మన దేశంలో ఎప్పటి నుంచి వృద్ధి చెందింది?
1) 1968 2)1957 3) 1937 4) 1947

78. సామాజిక శాస్త్రాల నుంచి ఏ అంశాల్ని సాంఘిక శాస్త్రంలోకి తీసుకున్నారు?
1) సిద్ధాంతాలు 2) ప్రాథమిక భావనలు
3) పరిశోధనా ప్రక్రియలు 4) నూతన దృక్పథాలు

79. మత సామరస్యం జాతి అభివృద్ధికి తోడ్పడుతుందని జోస్యం

చెప్పడం అనేది ఈ లక్ష్యానికి చెందిన ఉదాహరణ?

1) నైపుణ్యం 2) వినియోగం
3) అవగాహన 4) జ్ఞానం

80. మనం గమ్యం చేరాలంటే దిక్సూచి ఎలాగో పాఠం బోధించడానికి ఉపాధ్యాయునికి కావల్సినవి?

1) ఆశయాలు 2) లక్ష్యాలు
3) స్పష్టీకరణలు 4) విలువలు

81. సామాజిక సంస్థలు, వాటితో ప్రజలకు గల సంబంధం ఏ లక్ష్యానికి చెందిన ఉదాహరణ?

1) నైపుణ్యం 2) అవగాహన
3) జ్ఞానం 4) వినియోగం

82. 'ఉపన్యాసం అనేది బోధనా విజ్ఞాన శాస్త్ర పద్ధతి. ఇది ఉపాధ్యాయుడు ఒక ప్రత్యేకమైన అంశం లేదా సమస్య గురించి వివరణను అందించడానికి ముందు గానే శ్రద్ధతో తయారు చేసి లాంఛన ప్రాయంగా ఇచ్చే ప్రసంగం ' అని నిర్వచించింది ఎవరు?

1) హెర్బార్ట్ 2) జేమ్స్ మైఖేల్ లీ
3) వెస్లీ 4) ఆడమ్స్

83. ప్రణాళిక అమల్లో మన ఉద్దేశాలు, లక్ష్యాలు చేరుకునే గమ్యానికి ఎలా పని చేస్తాయి?

1) సూత్రాలు 2) సిద్ధాంతాలు
3) మార్గదర్శకాలు 4) స్పష్టీకరణలు

84. తరగతిలో నిర్వహించే వివిధ రకాలైన బోధన అభ్యసన కార్యకలాపాల ద్వారా సాధించే ఫలితాల్ని, ఆ ఫలిత సాధనకు ఎన్నుకునే మార్గాల్ని విశదపరిచే ఒక ప్రయత్నమే పాఠ్య పథకం అని నిర్వచించిందెవరు?

1) ఎల్.బి.స్టాండ్ 2) బైనింగ్ అండ్ బైనింగ్
3) బోసింగ్ 4) స్టీవెన్సన్

85. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నిర్వహించాల్సిన కృత్యాలు?

1) పాఠ్య ప్రణాళికా కృత్యాలు
2) సహపాఠ్య ప్రణాళికా కృత్యాలు
3) సమాజ వికాస కృత్యాలు
4) పాఠ్య ప్రణాళిక, సహ పాఠ్య ప్రణాళికా కృత్యాలు

86. సాంఘిక శాస్త్ర విషయాన్ని మార్పు చేయడం దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి
2) పాఠశాల అవసరాలు
3) ఉపాధ్యాయుని సామర్థ్యం
4) సామాజిక అవసరాలు

87. విద్యార్థుల్లో కాలం అంశంపై అవగాహన కల్పించ డానికి ఉపాధ్యాయులు దీన్ని ఉపయోగించాలి?

1) క్యాలెండర్ 2) కాల రేఖ
3) గోడ గడియారం 4) ఇయర్ బుక్

88. దేశంలోని గత ఐదు దశాబ్దాల అక్షరాస్యతా రేటును చూపించడానికి ఏ రకమైన గ్రాఫ్ అనువైంది?

1) రేఖా గ్రాఫ్ 2) సచిత్ర గ్రాఫ్
3) వలయ గ్రాఫ్ 4) సూపర్ రేఖ గ్రాఫ్

89. సవన్నా ప్రాంతం గురించి బోధించాలంటే అనువైన బోధనా కృత్యం?

1) పాత్ర ధారణ 2) మ్యాప్ డ్రాయింగ్
3) ప్రదర్శన 4) సిమ్యులేషన్

90. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం, వైఖరి, అభిరుచి మొదలైన అంశాల్ని వాటి ప్రత్యేకీకరణాల దృష్ట్యా పరీక్షించడం ఎటువంటి మూల్యాంకనం?

1) నిర్మాణాత్మక మూల్యాంకనం
2) లోప నిర్ధారణ మూల్యాంకనం
3) సమగ్ర మూల్యాంకనం
4) సంకలన మూల్యాంకనం

91. సాంఘిక అధ్యయనాల్ని పాఠశాల స్థాయిల్లో వేర్వేరు విషయాల కింద ప్రవేశపెట్టిన రాష్ట్రం?

1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) పంజాబ్ 4) ఒడిశా

92. ప్రజ్ఞకు సంబంధించిన ఏకైక లక్ష్యం?

1) నైపుణ్యం 2) వినియోగం
3) జ్ఞానం 4) అవగాహన

93. సమస్యకు సంబంధించి సర్వేచేసే కచ్చిత సమాచా రాన్ని

సేకరించడం ఈ అభ్యసన అనుభవ లక్ష్యం?

1) జ్ఞానం 2) నైపుణ్యం
3) అవగాహన 4) వినియోగం

94. తపాలా బిళ్లలు అనే పాఠాన్ని బోధించడానికి అనువైన బోధనా పద్ధతి?

1) పర్యవేక్షిత అధ్యయన పద్ధతి 2) ప్రాజెక్ట్ పద్ధతి
3) సమస్యా పద్ధతి 4) చర్చా పద్ధతి

95. ఒక విద్యార్థి తిరుమల, సింహాచలం కొండలపై ఉష్ణోగ్రతల్ని పరిశీలించిన తర్వాత ఎత్తైన ప్రదేశాల్లో సాధారణ భూతల ప్రాంతాల కంటే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని సాధారణీకరణానికి వచ్చాడు. ఇందులో విద్యార్థి వినియోగించిన దృక్పథం?

1) సంశ్లేషణాత్మక దృక్పథం 2) ఆగమన దృక్పథం
3) నిగమనాత్మక దృక్పథం 4) విశ్లేషణాత్మక దృక్పథం

96. ఒక విద్యార్థి సాంఘిక సమస్యలకు సంబంధించిన రచనలు, పుస్తకాలు, వార్తా పత్రికలను చదవడం అలవాటు చేసుకున్నాడు. ఇది ఏ రకమైన అభ్యసన అనుభవం?

1) ప్రశంస 2) నైపుణ్యం 3) అభిరుచి 4) వైఖరి

97. నిగమనాత్మక పద్ధతి ప్రయోజనాలు?

1) ముందే సిద్ధం చేసిన సమాచారాన్ని పొందవచ్చు
2) సమస్యా పరిష్కారంలో వేగం, సామర్థ్యం పెరుగుతుంది.
3) సాధన, పునర్విమర్శ దశల్లో నిగమన దృక్పథం సరిపోతుంది
4) పైవన్నీ

98. వివిధ జాతుల ప్రజల జీవన విధానం పట్ల గౌరవం చూపడం ఈ లక్ష్యం అభ్యసనానుభవం?

1) అభిరుచి 2) వైఖరి 3) నైపుణ్యం 4) ప్రశంస

99. మూల్యాంకన విధానాల్లో నాలుగో సోపానం?

1) సాధారణ లక్ష్యాల్ని గుర్తించి, నిర్వచించడం
2) మూల్యాంకనం
3) బోధనాంశాల్ని ఎన్నుకోవడం
4) అభ్యసనా కృత్యాల్ని ఎన్నుకోవడం

100. థార్న్‌డైక్, హెగేన్ లు సరిదిద్దే సౌలభ్యం గల నికషలలో సూచించని రకం?

1) ఉపాధ్యాయులే సరిదిద్దడానికి అవకాశం గల నికషలు
2) వ్యక్తిని సరిదిద్దగల నికషలు
3) విద్యార్థిని సరిదిద్దడానికి అవకాశం గల నికషలు
4) యంత్ర సాయంతో సరిదిద్దడానికి అవకాశం గల నికషలు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 2 | 5) 1 |
| 6) 4 | 7) 3 | 8) 3 | 9) 3 | 10) 3 |
| 11) 2 | 12) 1 | 13) 4 | 14) 4 | 15) 2 |
| 16) 1 | 17) 4 | 18) 3 | 19) 3 | 20) 1 |
| 21) 1 | 22) 2 | 23) 2 | 24) 3 | 25) 3 |
| 26) 4 | 27) 2 | 28) 2 | 29) 3 | 30) 1 |
| 31) 3 | 32) 4 | 33) 3 | 34) 3 | 35) 1 |
| 36) 1 | 37) 2 | 38) 4 | 39) 3 | 40) 3 |
| 41) 3 | 42) 4 | 43) 1 | 44) 1 | 45) 4 |
| 46) 3 | 47) 3 | 48) 1 | 49) 3 | 50) 1 |
| 51) 3 | 52) 2 | 53) 1 | 54) 3 | 55) 1 |
| 56) 4 | 57) 3 | 58) 3 | 59) 4 | 60) 2 |
| 61) 2 | 62) 2 | 63) 1 | 64) 1 | 65) 2 |
| 66) 2 | 67) 1 | 68) 2 | 69) 2 | 70) 4 |
| 71) 3 | 72) 3 | 73) 1 | 74) 2 | 75) 1 |
| 76) 4 | 77) 3 | 78) 3 | 79) 2 | 80) 2 |
| 81) 2 | 82) 2 | 83) 3 | 84) 3 | 85) 4 |
| 86) 4 | 87) 1 | 88) 1 | 89) 2 | 90) 4 |
| 91) 4 | 92) 3 | 93) 2 | 94) 2 | 95) 2 |
| 96) 3 | 97) 4 | 98) 2 | 99) 4 | 100) 1 |

www.sakshieducation.com